శ్రీ పరాభవ నామ సంవత్సర

# వినాయక వ్రతకల్పమ్

(శ్రీ సంతోష్ కుమార్ ఘనపాఠీ గారిచే సంకలితం)




## శ్రీ కశ్యప వేదవిద్యా మందిరం

బాచుపల్లి, హైదరాబాద్

తెలంగాణ - 500090

ఫోన్ : 9000554656

## విషయసూచిక


తెలుసుకోదగినవి ........ 3

ఎలాంటి వినాయకుణ్ణి అర్చించాలి? ........ 4

పాలవెల్లి ఎందుకు? ........ 6

వరసిద్ధి వినాయక వ్రతకల్పమ్ ........ 8

వరసిద్ధి వినాయక పూజ ప్రారంభము ........ 16

అథాంగపూజా:- ........ 19

అథ ఏకవింశతి పత్రపూజ (21 – ఆకులతో చేయుపూజ) ........ 20

వినాయక అష్టోత్తర శత నామావళి ........ 22

అథ దూర్వాయుగ్మ (గరికపోచలు) పూజ ........ 28

వాయన దానము ........ 29

వినాయక వ్రతకథ ........ 31

సింహః ప్రసేనమవధీత్ ........ 44

21 పత్రుల వివరాలు ........ 45

శ్రీ విఘ్నేశ్వర షోడశ నామ స్తోత్రం ........ 49

సంకట నాశన గణేశ స్తోత్రం ........ 50

వరసిద్ధి వినాయక వ్రతానికి ముఖ్య సామగ్రి ........ 51

వినాయక చవితి ముఖ్య నైవేద్యాలు ........ 52

అలాంటి వ్యాసమహర్షికి నమస్కరిస్తున్నాను ........ 53

దూర్వాయుగ్మ పూజ వివరణ ........ 53

# తెలుసుకోదగినవి

**మాసి భాద్రపదే శుక్లే చతుర్థ్యాం దేవమర్చయేత్**

**ప్రాతః శుక్లతిలైః స్నాత్వా మధ్యాహ్నే పూజయేన్నృప**

అనే వచనానుసారం ప్రతీ సంవత్సరం భాద్రపద శుద్ధ చవితి నాడు ఉదయాన్నే తెల్ల నువ్వులతో స్నానం చేసి, అనగా సబ్బుకు బదులుగా తెల్ల నువ్వులనే ఒంటికి పట్టించి స్నానం చేయాలి. ఆ తరువాత మధ్యాహ్నకాలంలో ఈ సిద్ధివినాయక వ్రతాన్ని చేయాలి.

మధ్యాహ్నకాలం అనగా..... శాస్త్రం ప్రకారం ఒక పగలులో 15 ముహూర్తాలు ఉంటాయి. ఒక ముహూర్తంలో 48 నిమిషాలు ఉంటాయి. అంటే మనందరికీ తెలిసిన విధంగానే పగలు అంటే సూర్యోదయం నుండి 12 గంటల కాలం. ఈ పగటి కాలంలో 8వ ముహూర్తానికి మధ్యాహ్నం అని పేరు. 7 ముహూర్తాలు అంటే 7*48=336 నిమిషాలు. 336 నిమిషాలు అనగా 5 గంటల 36 నిమిషాలు. ఉదాహరణకు సూర్యోదయం 6 గంటలకు ఐతే 5 గంటల 36 నిమిషాల తరువాత వచ్చే **"48 నిమిషాల కాలం మధ్యాహ్నమవుతుంది."** ఈ సంవత్సరం సెప్టెంబరు 14వ తేదీన వినాయక చవితి వచ్చింది. (2026) ఈ రోజున భాగ్యనగరంలో సూర్యోదయం 6.04 గంటలకు అని తెలుస్తోంది. కావున మధ్యాహ్నకాలం

అంటే 11.41 నిమిషాల నుండి 12 గంటల 29 నిమిషాల వరకు అని తెలుసుకోవాలి. ఈ సమయంలోనే మనం వినాయక వ్రతాన్ని ఆచరించాలి. మీ మీ ప్రాంతాల్లోని సూర్యోదయాన్ని బట్టీ ఈ లెక్క వేసుకోగలరు. సాధారణంగా వినాయక చవితి రోజు సెలవు ఉంటుంది. సెలవు లేని వాళ్ళు తొందరగా ముగించుకుని వెళ్ళిపోవడం అనేది మార్గాంతరం. కానీ అవకాశం ఉన్నవారు చెప్పబడిన కాలంలోనే వ్రతాన్ని ఆచరిస్తే సంపూర్ణ ఫలితం ఉంటుంది.

## ఎలాంటి వినాయకుణ్ణి అర్చించాలి?

**ఏకదంతం శూర్పకర్ణం నాగయజ్ఞోపవీతినమ్**

**పాశాంకుశధరం దేవం ధ్యాయేత్ సిద్ధివినాయకమ్**

మొదటి వాక్యం రెండవ పాదంలో గజవక్త్రం చతుర్భుజమ్ అనే పాఠాంతరం కూడా ఉన్నది.

ఏనుగు ముఖం మరియు నాలుగు చేతులతో వెలసిల్లుతూ - ఒక దంతం కలిగినటువంటి, చేట చెవులతో భాసించేటువంటి, ఒక చేతిలో పాశం మరియొక చేతిలో అంకుశం ధరించి ఒక చేయి అభయాన్నిస్తూ మరొక చేతిలో మోదకాన్ని ధరించినట్టి, నాగయజ్ఞోపవీతాన్ని కూడా కలిగినట్టి సిద్ధి వినాయకుణ్ణి మాత్రమే వినాయక చవితి నాడు పూజించాలి.

ఇలా కాకుండా చాలామంది తెలియని వాళ్ళు రకరకాల గణపతుల పేర్లతో ఆ గణపతి ఈ గణపతి అని పెట్టేసి పూజలు చేస్తున్నారు. ఇది స్థాపించిన వాళ్ళకు

గానీ దర్శించి పూజలు చేసే వాళ్ళకు కానీ ఎంతమాత్రం శ్రేయస్కరం కాదు. హిందువులు కూడా ఇలాంటి వెర్రి చేష్టలను ప్రశ్నించడం నేర్చుకోవాలి. పైన శ్లోకంలో తెలిపిన గణపతిని మాత్రమే పూజించాలి. అలా పూజించే మంటపాలకు మాత్రమే మన హిందువులు వెళుతూ ప్రోత్సహించాలి. కనీసం పురాణాల్లో తెలిపిన విధంగా ఏ గణపతి రూపాన్నైనా పూజిస్తే ఆదరించవచ్చు. అలా కాకుండా చలనచిత్రాల్లోని కథానాయకుల పాత్రల రూపంతోనే గణపతిని తయారు చేయించి ఆ పేర్లతోనే గణపతులను ప్రతిష్ఠించి పూజించడం ఇంకా అనేక రకాల గణపతుల్ని ఇష్టానుసారం ప్రతిష్ఠించడాన్ని ప్రోత్సహించకూడదు. స్వశక్త్యా గణనాథస్య స్వర్ణ రౌప్యమయాకృతిమ్, అథవా మృణ్మయం కుర్యాద్విత్త శాఠ్యం న కారయేత్ - ఈ విధమైన వినాయకుడి విగ్రహాన్ని మట్టితో గానీ బంగారంతో గానీ వెండితో గానీ గానీ చేయించుకుని పూజించాలి.

**స్వగృహస్యోత్తరే దేశే మంటపం కారయేత్తతః**

**తన్మధ్యేష్టదళం పద్మం యవైర్వా తండులేన వా**

మన ఇంటికి ఉత్తర భాగంలో పాలవెల్లితో కూడిన గణపతి వేదికను ఏర్పాటు చేసుకోవాలి. ఆ వేదిక మీద తెల్ల బియ్యంతో కానీ యవలు కానీ పరచి మధ్యలో అష్టదళ పద్మాన్ని లిఖించి దాని పైన గణపతిని స్థాపించి పూజించాలి.

# పాలవెల్లి ఎందుకు?

ప్రతి భక్తుడూ కూడా వినాయక చవితి నాడు తప్పక వినాయకుడి ప్రతిమ పైన పాలవెల్లిని ఏర్పాటు చేసుకుంటాడు. కానీ చాలామందికి పాలవెల్లి వెనుకనున్న రహస్యం తెలీదు. ముందుగా మనం పాలవెల్లి అనే పదానికి అర్థం చూస్తే క్షీరసాగరం అని తెలుస్తోంది. పాలవెల్లి పాలసముద్రం అని అర్థం. ఈ విషయం మనకు ప్రామాణిక తెలుగు నిఘంటువుల్లో కనిపిస్తోంది. అంతేకాక పోతన భాగవతంలో కూడా క్షీరసముద్రాన్ని పాలవెల్లి అని అనేక సందర్భాల్లో అనడం జరిగింది. ఉదాహరణకు ఆంధ్ర భాగవతం ఎనిమిదవ స్కంధంలో 289వ పద్యాన్ని చూసినట్లైతే లక్ష్మీదేవిని ఉద్దేశించి ఇలా వ్రాసారు

**క : ఆ పాలవెల్లి కూతురు దీపుల చూపులను దోగి తిలకింప బ్రజల్**
**చేపట్టిరి సంపదలను బ్రాపించెను మేలు జగము బ్రదికె నరేంద్రా...**

కావున పాలవెల్లి అంటే క్షీరసాగరం. వెల్లి అంటే రాశి. పాలవెల్లి అంటే పాలరాశి. సిరిసంపదలు వెల్లి విరిసాయి అని మనం అంటాం. అంటే కుప్పలుతెప్పలుగా ఐశ్వర్యం వచ్చింది అని అర్థం. కావున పాలసముద్రాన్నే పాలవెల్లి అని సంబోధించారని గ్రహించాలి. మహావిష్ణువు ఉండే ఈ పాలసముద్రం చతురస్రాకారంలో ఉంటుందని తెలుస్తోంది. అందువల్లనే పాలవెల్లి కూడా చతురస్రంలో ఉంటుంది. శ్రీమద్భాగవతం ప్రకారం క్షీరసాగరమథనానికి దేవతలు ఉద్యుక్తులు కాగా వాళ్ళు వినాయకుణ్ణి పూజించకుండా ఆ పనికి పూనుకోవడం వల్ల అనేక విఘ్నాలు వచ్చాయి. కవ్వంగా వాడుతున్న మంథర పర్వతం మునిగిపోవడం

వల్ల వాళ్ళు మహావిష్ణువుని ప్రార్థించారు. మహావిష్ణువు వీళ్ళు చేసిన పొరపాటును గ్రహించి ఆయన కూర్మరూపధారియై మంథరను ఉద్ధరించాడు. శ్రీమద్భాగవతం అష్టమ స్కంధం 7వ అధ్యాయం 8వ శ్లోకం ఇలా ఉంది.

**విలోక్య విఘ్నేశవిధిం తదేశ్వరో దురంతవీర్యోవితథాభి సంధిః**

**కృత్వా వపుః కచ్ఛపమద్భుతం మహత్ ప్రవిశ్య తోయం గిరిముజ్జహార**

ఈ విధముగా సురాసురుల ప్రయత్నము విఫలమగుటకు విఘ్నేశ్వరుడే కారణమని శ్రీహరి గమనించెను. ఆ ప్రభువు విఘ్నము తొలగిపోవుటకు ఉపాయాన్ని ఆలోచించెను. తాను ఒక లక్ష యోజనముల విశాలమైన విచిత్ర తాబేలు రూపాన్ని ధరించి సముద్రంలో ప్రవేశించి మంథర పర్వతాన్ని పైకెత్తెను.

ఆ తరువాత సాగరమథనం పూర్తైంది. క్షీరసముద్రం నుండి మొదటగా హాలాహలం పుట్టగా దానిని పరమశివుడు త్రాగివేసాడు. తరువాత మొదటగా కామధేనువు పుట్టింది. తరువాత ఉచ్చైఃశ్రవం అనే గుర్రం, ఐరావతం అనే ఏనుగు, కౌస్తుభం అనే మణి, పారిజాత కల్పవృక్షం, అప్సరసలు, చంద్రుడు, ఆ తరువాత మహాలక్ష్మి, వారుణీదేవి, చివరగా అమృత కలశాన్ని చేతపట్టి ధన్వంతరి ప్రత్యక్షమయ్యాడు. వీటన్నింటికీ ప్రతీకలుగానే మనం పాలవెల్లికి వివిధ ఫలాలను కడతాం. గణపతిని పూజించకుండా ఎవ్వరూ ఏ కార్యమూ మొదలు పెట్టకూడదని గుర్తు చేసేదే ఈ పాలవెల్లి. పాలవెల్లికి వాడే వెదురు పాలవంటి స్వచ్ఛమైన మనస్సుకు ప్రతీక. అంటే చిత్తశుద్ధితో గణపతిని పూజించాలి అనేది సారాంశం.

# వరసిద్ధి వినాయక వ్రతకల్పమ్



శ్రీమన్మహాగణాధిపతయే నమః, శ్రీ మహాసరస్వత్యై నమః,

శ్రీ గురుభ్యో నమః

యశ్శివో నామ రూపాభ్యాం యా దేవీ సర్వమంగళా

తయోః సంస్మరణాత్ పుంసాం సర్వతో జయమంగళమ్

శుక్లామ్బరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్

ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాన్తయే

తదేవ లగ్నం సుదినం తదేవ తారాబలం చంద్రబలం తదేవ

విద్యాబలం దైవబలం తదేవ లక్ష్మీపతే తేంఘ్రియుగం స్మరామి

యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః

తత్ర శ్రీర్విజయో భూతిర్ధ్రువానీతిర్మతిర్మమ

స్మృతే సకల కల్యాణభాజనం యత్ర జాయతే

పురుషస్తమజం నిత్యం వ్రజామి శరణం హరిమ్

సర్వదా సర్వకార్యేషు నాస్తి తేషామమంగళమ్

యేషాం హృదిస్థో భగవాన్ మంగళాయతనం హరిః

లాభస్తేషాం జయస్తేషాం కుతస్తేషాం పరాభవః

యేషామిన్దీవరః శ్యామో హృదయస్థో జనార్దనః

ఆపాదమపహర్తారం దాతారం సర్వసమ్పదామ్

లోకాభిరామం శ్రీరామం భూయోభూయో నమామ్యహమ్

సర్వమంగళ మాంగల్యే శివే సర్వార్థసాధికే

శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోస్తు తే

శ్రీ లక్ష్మీ నారాయణాభ్యాం నమః

శ్రీ ఉమా మహేశ్వరాభ్యాం నమః

శ్రీ వాణీ హిరణ్యగర్భాభ్యాం నమః

శ్రీ శచీ పురందరాభ్యాం నమః

శ్రీ అరుంధతీ వసిష్ఠాభ్యాం నమః

శ్రీ సీతారామాభ్యాం నమః

సర్వేభ్యో బ్రాహ్మణేభ్యో మహాజనేభ్యో నమః

**ఆచమ్య** – కేశవాయ స్వాహా, నారాయణాయ స్వాహా, మాధవాయ స్వాహా, గోవిందాయ నమః, విష్ణవే నమః, మధుసూదనాయ నమః, త్రివిక్రమాయ నమః, వామనాయ నమః, శ్రీధరాయ నమః, హృషీకేశాయ నమః, పద్మనాభాయ నమః, దామోదరాయ నమః, సంకర్షణాయ నమః, వాసుదేవాయ నమః, ప్రద్యుమ్నాయ నమః, అనిరుద్ధాయ నమః, పురుషోత్తమాయ నమః, అధోక్షజాయ

నమః, నారసింహాయ నమః, అచ్యుతాయ నమః, జనార్దనాయ నమః, ఉపేంద్రాయ నమః, హరయే నమః, శ్రీ కృష్ణాయ నమః, శ్రీ కృష్ణ పరబ్రహ్మణే నమో నమః||

ఉత్తిష్ఠన్తు భూతపిశాచాః, యే తే భూమిభారకాః, ఏతేషామవిరోధేన బ్రహ్మకర్మ సమారభే||

**ఓం భూః, ఓం భువః, ఓ౨ సువః, ఓం మహః, ఓం జనః, ఓం తపః, ఓ౨ సత్యం, ఓమ్ - తత్ సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి, ధియో యో నః ప్రచోదయాత్, ఓమాపో జ్యోతీ రసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్||**

**దీపారాధనం కృత్వా**

**భో దీప దేవీరూపస్త్వం కర్మసాక్షీ హ్యవిఘ్నకృత్**
**యావత్ కర్మసమాప్తిః స్యాత్ తావత్త్వం సుస్థిరో భవ**

**సంకల్పః** - మమ ఉపాత్త సమస్త దురితక్షయద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం, శుభే శోభనే ముహూర్తే, శ్రీ మహావిష్ణోరాజ్ఞయా, ప్రవర్తమానస్య, అద్య బ్రహ్మణః, ద్వితీయపరార్ధే, శ్వేతవరాహకల్పే, వైవస్వత మన్వన్తరే, కలియుగే, ప్రథమపాదే, జంబూద్వీపే, భరతవర్షే, భరతఖండే, మేరోః దక్షిణదిగ్భాగే శ్రీశైలస్య......ప్రదేశే, సమస్త దేవతా గోబ్రాహ్మణ హరిహర సద్గురు చరణ సన్నిధౌ, అస్మిన్ వర్తమాన, వ్యావహారిక చాంద్రమానేన ప్రభవాది షష్టి సంవత్సరాణాం మధ్యే, శ్రీ..... నామ సంవత్సరే, ... అయనే, ...ఋతౌ, ... మాసే, ...పక్షే, ...తిథౌ,

...వాసరే, ....నక్షత్రే, ....యోగే, ....కరణే, ఏవం గుణ విశేషణ విశిష్టాయామస్యాం శుభతిథౌ, శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం, శ్రీమాన్ ....గోత్రః, ....నామధేయః, ధర్మపత్నీ సమేతః, ... గోత్రోద్భవస్య,.... నామధేయస్య, ధర్మపత్నీ, సమేతస్య,..... గోత్రోద్భవత్యాః..... నామ్న్యాః..... మమ కుమారస్య, మమ కుమార్యాః, మమ అస్మాకం సహ కుటుంబానాం చ క్షేమ స్థైర్య ధైర్య వీర్య విజయ అభయ ఆయురారోగ్యైశ్వర్యాభివృద్ధ్యర్థం, ధర్మార్థ కామమోక్ష చతుర్విధ ఫలపురుషార్థ సిద్ధ్యర్థం, పుత్రపౌత్రాభివృద్ధ్యర్థం, ఇష్ట కామ్యార్థ సిద్ధ్యర్థం, మనోవాంఛా ఫలసిద్ధ్యర్థం, సమస్త దురితోపశాన్త్యర్థం, సమస్త సన్మఙ్గళావాప్త్యర్థం, వరసిద్ధివినాయక స్వామినముద్దిశ్య, వరసిద్ధి వినాయక స్వామి ప్రీత్యర్థం వర్షే వర్షే ప్రయుక్త భాద్రపద శుద్ధ చతుర్థ్యాం మధ్యాహ్నకాలే కల్పోక్తప్రకారేణ యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచారపూజాం కరిష్యే|| ఆదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం శ్రీ మహాగణాధిపతిపూజాం కరిష్యే. తదంగ కలశారాధనం కరిష్యే||

కలశం గంధ పుష్పాక్షతైరభ్యర్చ్య, హస్తేనాచ్ఛాద్య

కలశస్య ముఖే విష్ణుః కణ్ఠే రుద్రః సమాశ్రితః|

మూలే తత్ర స్థితో బ్రహ్మా మధ్యే మాతృగణాః స్మృతాః||

కుక్షౌ తు సాగరా స్సర్వే సప్తద్వీపా వసున్ధరా|

ఋగ్వేదోథ యజుర్వేదః సామవేదో హ్యథర్వణః||

అంగైశ్చ సహితాః సర్వే కలశాంబు సమాశ్రితాః||

మంత్రః : ఆ కలశేషు ధావతి పవిత్రే పరి షిచ్యతే| ఉక్థైర్యజ్ఞేషు వర్ధతే||

**ఆపోవా ఇదꣳ సర్వం విశ్వా భూతాన్యాపః ప్రాణా వా ఆపః పశవ ఆపోన్నమాపోమృతమాపస్సమ్రాడాపో విరాడాపః స్వరాడాపశ్ఛన్దాꣳస్యాపో జ్యోతీꣳష్యాపో యజూꣳష్యాపః సత్యమాపః సర్వా దేవతా ఆపో భూర్భువస్సువరాప ఓం॥**

గంగే చ యమునే చైవ గోదావరి సరస్వతి|
నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు|
ఆయాన్తు దేవపూజార్థం దురితక్షయకారకాః||

కలశోదకేన పూజాద్రవ్యాణి సంప్రోక్ష్య, దేవం సంప్రోక్ష్య, ఆత్మానం చ సంప్రోక్ష్య||

**ధ్యానమ్ (పసుపు గణపతి పూజ)**

గజాననం భూత గణాధిసేవితం కపిత్థ జంబూఫల సార భక్షణమ్
ఉమాసుతం శోకవినాశ కారణం నమామి విఘ్నేశ్వర పాద పంకజమ్

శ్రీ మన్మహాగణాధిపతయే నమః, ధ్యాయామి

ప్రాణప్రతిష్ఠా మంత్రః : **అసునీతే పునరస్మాసు చక్షుః పునః ప్రాణమిహ నో ధేహి భోగమ్, జ్యోక్ పశ్యేమ సూర్యముచ్చరన్తమనుమతే మృళయా నః స్వస్తి, అమృతం వై ప్రాణా అమృతమాపః ప్రాణానేవ యథాస్థానముప హ్వయతే**

స్వామిన్ సర్వజగన్నాథ యావత్పూజావసానకమ్
తావత్త్వం ప్రీతిభావేన బింబేస్మిన్ సన్నిధం కురు

స్వామిన్ స్థిరోభవ, వరదోభవ, సుముఖో భవ, సుప్రసన్నో భవ, స్థిరాసనం కురు

శ్రీమన్మహాగణాధిపతయే నమః, ఆవాహయామి

శ్రీమన్మహాగణాధిపతయే నమః, ఆసనం సమర్పయామి

శ్రీమన్మహాగణాధిపతయే నమః, పాదయోః పాద్యం సమర్పయామి

శ్రీమన్మహాగణాధిపతయే నమః, హస్తయోః అర్ఘ్యం సమర్పయామి

శ్రీమన్మహాగణాధిపతయే నమః, ముఖే శుద్ధ ఆచమనీయం సమర్పయామి

శ్రీమన్మహాగణాధిపతయే నమః, స్నానం సమర్పయామి, స్నానానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి

శ్రీమన్మహాగణాధిపతయే నమః, వస్త్రం సమర్పయామి

శ్రీమన్మహాగణాధిపతయే నమః, ఉపవీతం సమర్పయామి

శ్రీమన్మహాగణాధిపతయే నమః, దివ్యశ్రీ చందనం సమర్పయామి

శ్రీమన్మహాగణాధిపతయే నమః, పుష్పం సమర్పయామి

శ్రీమన్మహాగణాధిపతయే నమః, పుష్పైః పూజయామి

ఓం సుముఖాయ నమః, ఓం ఏకదంతాయ నమః, ఓం కపిలాయ నమః, ఓం గజకర్ణకాయ నమః, ఓం లంబోదరాయ నమః, ఓం వికటాయ నమః, ఓం విఘ్నరాజాయ నమః, ఓం గణాధిపాయ నమః, ఓం ధూమకేతవే నమః, ఓం గణాధ్యక్షాయ నమః, ఓం ఫాలచంద్రాయ నమః, ఓం గజాననాయ నమః, ఓం

వక్రతుండాయ నమః, ఓం శూర్పకర్ణాయ నమః, ఓం హేరంబాయ నమః, ఓం స్కందపూర్వజాయ నమః, ఓం సర్వసిద్ధి ప్రదాయకాయ నమః –

శ్రీ మన్మహాగణాధిపతయే నమో నమః, షోడశ నామపూజాం సమర్పయామి.

**ధూపః**

వనస్పత్యుద్భవైర్ దివ్యైర్ నానాగంధైః సుసంయుతః
ఆఘ్రేయః సర్వదేవానాం ధూపోఽయం ప్రతిగృహ్యతామ్

శ్రీమన్మహాగణాధిపతయే నమః, ధూపమాఘ్రాపయామి

**దీపః**

సాజ్యం త్రివర్తి సంయుక్తం వహ్నినా యోజితం ప్రియమ్
గృహాణ మంగళం దీపం త్రైలోక్య తిమిరాపహ
భక్త్యా దీపం ప్రయచ్ఛామి దేవాయ పరమాత్మనే
త్రాహి మాం నరకాద్ ఘోరాద్ దివ్యజ్యోతిర్నమోఽస్తు తే

శ్రీమన్మహాగణాధిపతయే నమః, సాక్షాత్ ప్రత్యక్ష దీపం సందర్శయామి, ధూపదీపానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి

**నైవేద్యం**

ఓం భూర్భువస్సువః, ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి, ధియో యో నః ప్రచోదయాత్, ఓం సత్యం త్వర్తేన పరిషించామి, అమృతమస్తు, అమృతోపస్తరణమసి, శ్రీమన్మహాగణాధిపతయే నమః, గుడోపహార నివేదనం సమర్పయామి, ఓం ప్రాణాయ స్వాహా, ఓం అపానాయ స్వాహా, ఓం వ్యానాయ స్వాహా, ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా

మధ్యే మధ్యే స్వాదూదకం సమర్పయామి, హస్తౌ ప్రక్షాళయామి, పాదౌ ప్రక్షాళయామి, పునరాచమనీయం సమర్పయామి.

## తాంబూలం

పూగీఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్యుతం

ముక్తాచూర్ణ సమాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్

శ్రీమన్మహాగణాధిపతయే నమః, పూగీఫల తాంబూలం సమర్పయామి, తాంబూల చర్వణానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

## నీరాజనమ్

మంగళం వక్రతుండాయ మంగళం స్కందపూర్వజ

మంగళం విఘ్నరాజాయ గౌరీపుత్రాయ మంగళం

శ్రీమన్మహాగణాధిపతయే నమః, నీరాజనం సందర్శయామి, నీరాజనానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి. (రక్షాం గృహ్ణామి)

శ్రీ మన్మహాగణాధిపతే నమః, మంత్రపుష్పం సమర్పయామి

శ్రీమన్మహాగణాధిపతయే నమః, ఆత్మప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి

## ప్రార్థన

వక్రతుండ మహాకాయ కోటి సూర్య సమప్రభ

నిర్విఘ్నం కురు మే దేవ సర్వకార్యేషు సర్వదా

శ్రీమన్మహాగణాధిపతయే నమః, ప్రార్థన నమస్కారం సమర్పయామి

అనయా ధ్యానావాహనాది షోడశోపచార పూజయా శ్రీ మహాగణాధిపతిః సుప్రీతః సుప్రసన్నో వరదో భవతు, శ్రీ మహాగణపతి ప్రసాదం శిరసా గృహ్ణామి,

యజ్ఞేన యజ్ఞమయజన్త దేవాః, తాని ధర్మాణి ప్రథమాన్యాసన్
తే హ నాకం మహిమానః సచన్తే, యత్ర పూర్వే సాధ్యాః సన్తి దేవాః
అస్మిన్ హరిద్రా బింబే స్థితం మహాగణపతిం యథాస్థానముద్వాసయామి
శోభనార్థం క్షేమాయ పునరాగమనాయ చ.

## వరసిద్ధి వినాయక పూజ ప్రారంభము

మమోపాత్త సమస్త దురితక్షద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం పూర్వోక్త సంకల్ప ప్రకారేణ వరసిద్ధి వినాయక స్వామినముద్దిశ్య వరసిద్ధి వినాయక స్వామి ప్రీత్యర్థం వరసిద్ధి వినాయక వ్రతాఖ్యం కర్మ కరిష్యే

### ధ్యానమ్

భవసంచిత పాపౌఘ విధ్వంసన విచక్షణమ్,
విఘ్నాంధకార భాస్వన్తం విఘ్నరాజమహం భజే
ఏకదన్తం శూర్పకర్ణం గజవక్త్రం చతుర్భుజమ్ (నాగయజ్ఞోపవీతినమ్)
పాశాంకుశధరం దేవం ధ్యాయేత్ సిద్ధివినాయకమ్
ఉత్తమం గణనాథస్య వ్రతం సంపత్కరం శుభమ్
భక్తాభీష్టప్రదం తస్మాద్ధ్యాయేత్తం విఘ్ననాయకమ్
ధ్యాయేద్గజాననం దేవం తప్త కాంచన సన్నిభమ్
చతుర్భుజం మహాకాయం సర్వాభరణ భూషితమ్

శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః, ధ్యాయామి

**ఆవాహనమ్**

ఆవాహయామి విఘ్నేశ సురరాజార్చితేశ్వర

అనాథనాథ సర్వజ్ఞ పూజార్థం గణనాయక

శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః, ఆవాహయామి.

**ఆసనమ్**

శ్లో. విచిత్రరత్న రచితం దివ్యాస్తరణ సంయుతమ్

స్వర్ణసింహాసనం చారు గృహాణ సురపూజిత

శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః, ఆసనం సమర్పయామి.

**పాద్యం**

శ్లో. సర్వతీర్థ సమానీతం పాద్యం గంధాది సంయుతమ్

విఘ్నరాజ గృహాణేదం భగవన్ భక్తవత్సల

శ్రీ వరసిద్ధివినాయకాయ నమః, పాద్యం సమర్పయామి.

**అర్ఘ్యః**

శ్లో. అర్ఘ్యం చ ఫలసంయుక్తం గంధ పుష్పాక్షతైర్యుతమ్

గణాధ్యక్ష నమస్తేస్తు గృహాణ కరుణానిధే

శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః, అర్ఘ్యం సమర్పయామి.

**మధుపర్కః**

దధ్యాజ్య మధుసంయుక్తం మధుపర్కం మయాహృతమ్

గృహాణ సర్వలోకేశ గణనాథ నమోస్తు తే

శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః, మధుపర్కం సమర్పయామి.

## ఆచమనమ్

శ్లో. అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణ వరపూజిత,

గృహాణాచమనం దేవ తుభ్యం దత్తం మయాప్రభో.

శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః, ముఖే శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

## పంచామృత స్నానమ్

శ్లో. పయో దధి ఘృతం చైవ శర్కరా మధు సంయుతమ్

పంచామృతం గృహాణేదం స్నానాయ గణనాయక

స్నానం పంచామృతైర్దేవ గృహాణ గణనాయక,

అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణ గణపూజిత.

శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః, పంచామృత స్నానం సమర్పయామి

## శుద్ధోదక స్నానమ్

శ్లో. గంగాది సర్వతీర్థేభ్య ఆనీతం తోయముత్తమమ్

భక్త్యా సమర్పితం తుభ్యం స్నానాయాభీష్టదాయక

శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః, శుద్ధోదక స్నానం సమర్పయామి.

## వస్త్రమ్

రక్తవస్త్రయుగం దేవ దివ్యం కాంచన సంభవమ్,

సర్వప్రద గృహాణేదం లంబోదర హరాత్మజ

శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః, వస్త్రయుగ్మం సమర్పయామి.

## యజ్ఞోపవీతం

శ్లో. రాజతం బ్రహ్మసూత్రం చ కాంచనం చోత్తరీయకం,

గృహాణ దేవ సర్వజ్ఞ భక్తానామిష్టదాయక.

శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః, యజ్ఞోపవీతం సమర్పయామి.

**గంధః**

శ్లో. చన్దనాగరు కర్పూర కస్తూరీ కుంకుమాన్వితం,

విలేపనం సురశ్రేష్ఠ ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్

శ్రీ గణాధ్యక్షాయ నమః, గంధాన్ ధారయామి.

**అక్షతాన్**

శ్లో. అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలీయాంస్తండులాన్ శుభాన్,

గృహాణ పరమానన్ద శమ్భుపుత్ర నమోస్తుతే

శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః, అలంకరణార్థం అక్షతాన్ సమర్పయామి.

**పువ్వులు – గరికె**

శ్లో. సుగన్ధీని చ పుష్పాణి జాతీ కున్ద ముఖాని చ,

ఏకవింశతి పత్రాణి సంగృహాణ నమోస్తు తే.

శ్రీ వినాయకాయ నమః, పుష్పైః పత్రైః పూజయామి.

## అథాంగపూజా:-

గణేశాయనమః పాదౌ పూజయామి (పాదములు)

ఏకదంతాయనమః గుల్ఫౌ పూజయామి (మడమలు)

శూర్పకర్ణాయనమః జానునీ పూజయామి (మోకాళ్ళు)

విఘ్నరాజాయ నమః జంఘే పూజయామి (పిక్కలు)

| | |
|---|---|
| ఆఖువాహనాయ నమః ఊరూ పూజయామి | (తొడలు) |
| హేరంబాయ నమః కటిం పూజయామి | (నడుము) |
| లంబోదరాయ నమః ఉదరం పూజయామి | (బొజ్జ) |
| గణనాథాయ నమః నాభిం పూజయామి | (నాభిస్థానం) |
| గణేశాయ నమః హృదయం పూజయామి | (రొమ్ము) |
| స్థూలకంఠాయ నమః కంఠం పూజయామి | (కంఠము) |
| స్కందాగ్రజాయ నమః స్కంధౌ పూజయామి | (భుజములు) |
| పాశహస్తాయ నమః హస్తాన్ పూజయామి | (చేతులు) |
| గజవక్త్రాయనమః వక్త్రం పూజయామి | (ముఖము) |
| విఘ్నహంత్రే నమః నేత్రే పూజయామి | (కన్నులు) |
| శూర్పకర్ణాయ నమః కర్ణౌ పూజయామి | (చెవులు) |
| ఫాలచన్ద్రాయ నమః లలాటం పూజయామి | (లలాటం) |
| సర్వేశ్వరాయ నమః శిరః పూజయామి | (తల) |
| విఘ్నరాజాయ నమః సర్వాణ్యంగాని పూజయామి | (సర్వావయవములు) |

## అథ ఏకవింశతి పత్రపూజ (21 – ఆకులతో చేయుపూజ)

| | |
|---|---|
| సుముఖాయ నమః - మాచీపత్రం సమర్పయామి | (మాచీపత్రి) |
| గణాధిపాయ నమః బృహతీపత్రం సమర్పయామి | (వాకుడాకు) |
| ఉమాధిపాయ నమః బిల్వపత్రం సమర్పయామి | (బిల్వము) |
| గజాననాయ నమః దుర్వాయుగ్మం సమర్పయామి | (గరికె) |
| హరసూనవే నమః దత్తూరపత్త్రం సమర్పయామి | (ఉమ్మెత్త) |

| | |
|---|---|
| లంబోదరాయ నమః బదరీపత్రం సమర్పయామి | (రేగుఆకు) |
| గుహాగ్రజాయ నమః అపామార్గపత్రం సమర్పయామి | (ఉత్తరేణి) |
| గజకర్ణాయ నమః తులసీపత్రం సమర్పయామి | (తులసీదళం) |
| ఏకదంతాయనమః చూతపత్రం సమర్పయామి | (మామిడిఆకు) |
| వికటాయ నమః కరవీరపత్రం సమర్పయామి | (గన్నేరు) |
| భిన్నదన్తాయ నమః విష్ణుక్రాన్తపత్రం సమర్పయామి | (విష్ణుక్రాంతము) |
| వటవే నమః దాడిమీపత్రం సమర్పయామి | (దానిమ్మాకు) |
| సర్వేశ్వరాయ నమః దేవదారుపత్రం సమర్పయామి | (దేవదారు ఆకు) |
| ఫాలచంద్రాయ నమః మరువకపత్రం సమర్పయామి | (మరువము) |
| హేరంబాయ నమః సిన్ధువారపత్రం సమర్పయామి | (వావిలాకు) |
| శూర్పకర్ణాయ నమః జాతీపత్రం సమర్పయామి | (జాజిఆకు) |
| సురాగ్రజాయ నమః గణకీపత్రం సమర్పయామి | (గణకీ పత్రము) |
| ఇభవక్త్రాయ నమః శమీపత్రం సమర్పయామి | (జమ్మిపత్రి) |
| వినాయకాయ నమః అశ్వత్థపత్రం సమర్పయామి | (రావిపత్రి) |
| సురసేవితాయ నమః అర్జునపత్రం సమర్పయామి | (మద్ది ఆకు) |
| కపిలాయనమః అర్కపత్రం సమర్పయామి | (జిల్లేడాకు) |

శ్రీ గణేశ్వరాయనమః ఏకవింశతి పత్రాణి సమర్పయామి

# వినాయక అష్టోత్తర శత నామావళి

ఓం వినాయకాయ నమః |

ఓం విఘ్నరాజాయ నమః |

ఓం గౌరీపుత్రాయ నమః |

ఓం గణేశ్వరాయ నమః |

ఓం స్కందాగ్రజాయ నమః |

ఓం అవ్యయాయ నమః |

ఓం పూతాయ నమః |

ఓం దక్షాయ నమః |

ఓం అధ్యక్షాయ నమః |

ఓం ద్విజప్రియాయ నమః | 10 |

ఓం అగ్నిగర్వచ్ఛిదే నమః |

ఓం ఇంద్రశ్రీప్రదాయ నమః |

ఓం వాణీప్రదాయకాయ నమః |

ఓం సర్వసిద్ధిప్రదాయ నమః |

ఓం శర్వతనయాయ నమః |

ఓం శర్వరీప్రియాయ నమః |

ఓం సర్వాత్మకాయ నమః |

ఓం సృష్టికర్త్రే నమః |

ఓం దేవానీకార్చితాయ నమః |

ఓం శివాయ నమః | 20 |

ఓం సిద్ధిబుద్ధిప్రదాయ నమః |

ఓం శాంతాయ నమః |

ఓం బ్రహ్మచారిణే నమః |

ఓం గజాననాయ నమః |

ఓం ద్వైమాతురాయ నమః |

ఓం మునిస్తుత్యాయ నమః |

ఓం భక్తవిఘ్నవినాశనాయ నమః |

ఓం ఏకదంతాయ నమః |

ఓం చతుర్బాహవే నమః |

ఓం చతురాయ నమః | 30 |

ఓం శక్తిసంయుతాయ నమః |

ఓం లంబోదరాయ నమః |

ఓం శూర్పకర్ణాయ నమః |

ఓం హరయే నమః |

ఓం బ్రహ్మవిదుత్తమాయ నమః |

ఓం కావ్యాయ నమః |

ఓం గ్రహపతయే నమః |

ఓం కామినే నమః |

ఓం సోమసూర్యాగ్నిలోచనాయ నమః |

ఓం పాశాంకుశధరాయ నమః | 40 |

ఓం చండాయ నమః |

ఓం గుణాతీతాయ నమః |

ఓం నిరంజనాయ నమః |

ఓం అకల్మషాయ నమః |

ఓం స్వయం సిద్ధాయ నమః |

ఓం సిద్ధార్చితపదాంబుజాయ నమః |

ఓం బీజాపూరఫలాసక్తాయ నమః |

ఓం వరదాయ నమః |

ఓం శాశ్వతాయ నమః |

ఓం కృతినే నమః | 50 |

ఓం విద్వత్ప్రియాయ నమః |

ఓం వీతభయాయ నమః |

ఓం గదినే నమః |

ఓం చక్రిణే నమః |

ఓం ఇక్షుచాపధృతే నమః |

ఓం శ్రీదాయ నమః |

ఓం అజాయ నమః |

ఓం ఉత్పలకరాయ నమః |

ఓం శ్రీపతిస్తుతిహర్షితాయ నమః |

ఓం కులాద్రిభేత్త్రే నమః | 60 |

ఓం జటిలాయ నమః |

ఓం చంద్రచూడాయ నమః |

ఓం అమరేశ్వరాయ నమః |

ఓం నాగయజ్ఞోపవీతవతే నమః |

ఓం కలికల్మషనాశనాయ నమః |

ఓం స్థూలకంఠాయ నమః |

ఓం స్వయంకర్త్రే నమః |

ఓం సామఘోషప్రియాయ నమః |

ఓం పరాయ నమః |

ఓం స్థూలతుండాయ నమః | 70 |

ఓం అగ్రణ్యాయ నమః |

ఓం ధీరాయ నమః |

ఓం వాగీశాయ నమః |

ఓం సిద్ధిదాయకాయ నమః |

ఓం దూర్వాబిల్వప్రియాయ నమః |

ఓం కాంతాయ నమః |

ఓం పాపహారిణే నమః |

ఓం సమాహితాయ నమః |

ఓం ఆశ్రితశ్రీకరాయ నమః |

ఓం సౌమ్యాయ నమః | 80 |

ఓం భక్తవాంఛితదాయకాయ నమః |

ఓం శాంతాయ నమః |

ఓం అచ్యుతార్చ్యాయ నమః |

ఓం కైవల్యాయ నమః |

ఓం సచ్చిదానందవిగ్రహాయ నమః |

ఓం జ్ఞానినే నమః |

ఓం దయాయుతాయ నమః |

ఓం దాంతాయ నమః |

ఓం బ్రహ్మద్వేషవివర్జితాయ నమః |

ఓం ప్రమత్తదైత్యభయదాయ నమః | 90 |

ఓం వ్యక్తమూర్తయే నమః |

ఓం అమూర్తిమతే నమః |

ఓం శైలేంద్ర తనుజోత్సంగ ఖేలనోత్సుక మానసాయ నమః |

ఓం స్వలావణ్యసుధాసారజితమన్మథవిగ్రహాయ నమః |

ఓం సమస్తజగదాధారాయ నమః |

ఓం మాయినే నమః |

ఓం మూషకవాహనాయ నమః |

ఓం రమార్చితాయ నమః |

ఓం విధయే నమః |

ఓం శ్రీకంఠాయ నమః | 100 |

ఓం విబుధేశ్వరాయ నమః |

ఓం చింతామణిద్వీపపతయే నమః |

ఓం పరమాత్మనే నమః |

ఓం గజాననాయ నమః |

ఓం హృష్టాయ నమః |

ఓం తుష్టాయ నమః |

ఓం ప్రసన్నాత్మనే నమః |

ఓం సర్వసిద్ధిప్రదాయకాయ నమః | 108 |

శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః, అష్టోత్తర శతనామ పూజాం సమర్పయామి.

**ధూపః**

శ్లో. దశాంగం గుగ్గులోపేతం సుగన్ధి సుమనోహరం

ఉమాసుత నమస్తుభ్యం గృహాణ వరదో భవ

శ్రీఉమాసుతాయ నమః ధూపమాఘ్రాపయామి.

**దీపః**

శ్లో. సాజ్యం త్రివర్తి సంయుక్తం వహ్నినా ద్యోతితం మయా,

గృహాణ మంగళం దీపమీశపుత్ర నమోస్తుతే.

శ్రీ రుద్రప్రియాయ నమః, దీపం సందర్శయామి.

**నైవేద్యం**

శ్లో. సుగంధాన్ సుకృతాంశ్చైవ మోదకాన్ ఘృతపాచితాన్,

నైవేద్యం గృహ్యతాం దేవ చణముద్గైః ప్రకల్పితాన్.

శ్లో. భక్ష్యం భోజ్యం చ లేహ్యం చ చోష్యం పానీయమేవ చ,

ఇదం గృహాణ నైవేద్యం మయా దత్తం వినాయక.

శ్రీ విఘ్ననాశినే నమః, నైవేద్యం సమర్పయామి

**తాంబూలమ్**

శ్లో. పూగీఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్యుతం,

కర్పూరచూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్.

శ్రీవరసిద్ధి వినాయకాయ నమః, తాంబూలం సమర్పయామి.

**నీరాజనమ్**

శ్లో. ఘృతవర్తి సహస్రైశ్చ కర్పూర శకలైస్తథా,

నీరాజనం మయా దత్తం గృహాణ వరదో భవ.

శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః, నీరాజనం సందర్శయామి.

నీరాజనానన్తరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

## అథ దూర్వాయుగ్మ (గరికపోచలు) పూజ

| | |
|---|---|
| గణాధిపాయ నమః | దూర్వాయుగ్మం సమర్పయామి |
| ఉమాపుత్రాయ నమః | దూర్వాయుగ్మం సమర్పయామి |
| అఘనాశనాయనమః | దూర్వాయుగ్మం సమర్పయామి |
| వినాయకాయనమః | దూర్వాయుగ్మం సమర్పయామి |
| ఈశపుత్రాయనమః | దూర్వాయుగ్మం సమర్పయామి |
| సర్వసిద్ధిప్రదాయకాయ నమః | దూర్వాయుగ్మం సమర్పయామి |

| | |
|---|---|
| ఏకదన్తాయనమః | దూర్వాయుగ్మం సమర్పయామి |
| ఇభవక్త్రాయనమః | దూర్వాయుగ్మం సమర్పయామి |
| మూషక వాహనాయనమః | దూర్వాయుగ్మం సమర్పయామి |
| కుమారగురవే నమః | దూర్వాయుగ్మం సమర్పయామి |

## మంత్రపుష్పం

శ్లో. గణాధిప నమస్తేస్తు ఉమాపుత్త్రాఘనాశన,

వినాయకేశ తనయ సర్వసిద్ధి ప్రదాయక.

ఏకదంతైక వదన తథా మూషకవాహన,

కుమారగురవే తుభ్యమర్పయామి సమాంజలిమ్.

శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః, మంత్రపుష్పం సమర్పయామి.

శ్లో. ప్రదక్షిణం కరిష్యామి సతతం మోదకప్రియ,

నమస్తే విఘ్నరాజాయ నమస్తే విఘ్ననాశన.

శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః, ఆత్మప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి.

## వాయన దానము (ఈ క్రింది రెండు శ్లోకములను వాయనమిచ్చువారు చెప్పవలెను)

దశానాం మోదకానాం చ ఫలదక్షిణయా యుతమ్

విప్రాయ ఫలసిద్ధ్యర్థం వాయనం ప్రదదామ్యహమ్

10 మోదకాలను ఫల దక్షిణ తాంబూలాలతో సహా పూజ చేయించిన బ్రాహ్మణునికి వాయనంగా సమర్పించాలి

### వాయన మంత్రం

గణేశః ప్రతిగృహ్ణాతి గణేశో వై దదాతి చ,

గణేశస్త్రారకోభాభ్యాం గణేశాయ నమోనమః.

ఈ క్రింది శ్లోకంతో ఏదైనా ఒక ఆలయంలో గానీ వినాయక మంటపంలో గానీ విగ్రహాన్ని సమర్పించాలి

వినాయకస్య ప్రతిమాం వస్త్రయుగ్మేన వేష్టితామ్,

తుభ్యం సంప్రదదే విప్ర ప్రీయతాం మే గజాననః

## ఫలసమర్పణమ్

యస్య స్మృత్యా చ నామోక్త్యా తపః పూజా క్రియాదిషు

న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వందే తమచ్యుతమ్

మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం గణాధిప

యత్పూజితం మయా దేవ పరిపూర్ణం తదస్తు తే

అనేన మయా కృతేన వరసిద్ధి వినాయక వ్రతాఖ్యేన కర్మణా శ్రీ వరసిద్ధి వినాయకః సుప్రీణాతు, ఏతత్ఫలం సర్వం శ్రీ పరమేశ్వరార్పణమస్తు

కథ పూర్తైన తరువాత మీ ప్రణాలికను బట్టీ ఉద్వాసన చేయాలి

యజ్ఞేన యజ్ఞమయజన్త దేవాః - తాని ధర్మాణి ప్రథమాన్యాసన్

తే హ నాకం మహిమానః సచన్తే - యత్ర పూర్వే సాధ్యాః సన్తి దేవాః

అస్మిన్ బింబే ప్రతిష్ఠితం వరసిద్ధి వినాయకం యథాస్థానముద్వాసయామి

# వినాయక వ్రతకథ

పూర్వం ఒకనాడు నైమిషారణ్యంలో శౌనకాది మహామునులందరూ కలిసి సూతమహామునిని చూసి ఇలా అడిగారు. యజ్ఞయాగాది నిత్యక్రతువుల్లోనూ అలాగే నిత్యకర్మలలోనూ మాకు కలుగుతూ ఉన్న విఘ్నాలను పోగొట్టుకోవాలంటే ఏ దేవతను పూజించాలి? పుత్రపౌత్రాదులు కలగాలన్నా, స్త్రీలకు సౌభాగ్యం నిలవాలన్నా, దంపతుల మధ్య కలహాలు పోయి అన్యోన్యత పెరగాలన్నా, బంధువిరోధాలు తొలగి బంధుప్రీతి అధికమవ్వాలన్నా, మొదలుపెట్టిన విద్యాభ్యాసం పూర్తి కావాలన్నా, మనం చేసే వ్యాపారాలు ధనప్రదంగా ఉండాలన్నా, రాజులు అన్నింటా విజయం సాధించాలన్నా ఏ దేవతను పూజించాలి? అంతేకాక మనం తరచుగా చేసే ఏదైనా ఒక పూజో యజ్ఞమో చేసినప్పుడు అది నిర్విఘ్నంగా పూర్తై సిద్ధించాలన్నా కూడా ఏ దేవుణ్ణి పూజించాలో వివరంగా చెప్పండి అని అడిగారు.

అప్పుడు సూతమహర్షి ఇలా చెబుతున్నాడు. ఓ మునులారా, పూర్వం కౌరవులు పాండవులు కురుక్షేత్ర యుద్ధానికి సన్నద్ధులవుతూ ఉన్న రోజుల్లో ఒకనాడు వాసుదేవుణ్ణి చూసిన పాండవులు ఇలా అడిగారు. ఓ భగవాన్, ఈ యుద్ధంలో మాకు కలిగే అన్ని విఘ్నాలు తొలగి విజయం సిద్ధించి మా రాజ్యం మాకు రావాలంటే ఏం చేయాలో తెలుపు, ఏ దేవుణ్ణి అర్చించాలో చెప్పు, అని అడుగగా కృష్ణపరమాత్మ ఇలా చెబుతున్నాడు.

భాద్రపదమాసంలో శుక్లపక్షంలో వచ్చే చవితినాడు వినాయకుణ్ణి అర్చించాలి. ఆ రోజు కుదరకపోతే ఎప్పుడు భక్తి కలిగితే అప్పుడు ఈ గణపతిని

పూజించాలి. ఉదయాన్నే తెల్లనువ్వులతో స్నానం చేసి మధ్యాహ్నం ఈ పూజ చేయాలి. వినాయకుడి ప్రతిమను బంగారంతో గానీ వెండితో గానీ మట్టితో గానీ చేయించుకుని అర్చించాలి. మన స్థాయికి తగ్గట్టుగానే చేయాలి గానీ పిసినారితనం చూపించకూడదు.

**ఏకదంతం శూర్పకర్ణం నాగయజ్ఞోపవీతినమ్**

**పాశాంకుశధరం దేవం ధ్యాయేత్ సిద్ధివినాయకమ్**

(మొదటి వాక్యం రెండవ పాదంలో గజవక్త్రం చతుర్భుజమ్ అనే పాఠాంతరం కూడా ఉన్నది.)

ఏనుగు ముఖంతోనూ మరియు నాలుగు చేతులతో వెలసిల్లుతూ - ఒక దంతాన్ని కలిగి, చేట చెవులతో భాసించేటువంటి, ఒక చేతిలో పాశం మరియొక చేతిలో అంకుశం ధరించి, ఒక చేతితో అభయాన్నిస్తూ మరొక చేతిలో మోదకాన్ని ధరించి, నాగయజ్ఞోపవీతాన్ని కూడా కలిగి ఉన్న – సిద్ధి వినాయకుణ్ణి మాత్రమే వినాయక చవితి నాడు పూజించాలి. వినాయకుడికి షోడశోపచార పూజ చేసి అందులో భాగంగా పంచామృతాలతో స్నానం చేయించాలి. గణాధ్యక్షాయ నమః అని చెప్పి గంధం సమర్పించాలి. వినాయకాయ నమః అని చెప్పి పువ్వులను ఇవ్వాలి. ఉమాసుతాయ నమః అని ధూపం చూపించాలి. రుద్రప్రియాయ నమః అని దీపం సమర్పించాలి. విఘ్ననాశినే నమః అని నైవేద్యం చేయాలి. ఆ తరువాత 21 గరికలను తీసుకుని ఈ నామాలతో అర్చించాలి.

1. గణాధిపాయ నమః 2. ఉమాపుత్రాయ నమః 3. అఘనాశనాయ నమః 4. వినాయకాయ నమః 5. ఈశపుత్రాయ నమః 6. సర్వసిద్ధి ప్రదాయకాయ నమః 7. ఏకదంతాయ నమః 8. ఇభవక్త్రాయ నమః 9. మూషకవాహనాయ నమః 10. కుమారగురవే నమః – అని చెబుతూ ఒక్కొక్క గరికనూ గంధంలో అద్ది అర్చన

చేయాలి. ఆ తరువాత 21 మోదకాలు నేతిలో వేయించినవి స్వామికి నైవేద్యం చేయాలి. అందులో పది పూజ చేయించిన బ్రాహ్మణుడికి ఇచ్చి ఇంకొక పది పూజ చేసినవారు బంధుమిత్రులతో కలిసి తినాలి. ఒక మోదకాన్ని స్వామి వద్దే ఉంచాలి. వినాయక చవితి నాడు ముఖ్యంగా నూనె లేని పదార్థాలను మాత్రమే తినాలి. ఈ విధంగా నీవు గణపతిని పూజించినట్లైతే తప్పక విజయాన్ని సాధిస్తావు. ఇది సత్యం. ఇది సత్యం.

త్రిపురాసురుణ్ణి సంహరించే ముందు పరమశివుడు, సీతాన్వేషణకు ముందు రామచంద్రుడు, లంకకు వెళ్ళడానికి ముందు హనుమంతుడు, గంగ గురించి ప్రయత్నించడానికి ముందు భగీరథుడు, సాగరమథనానికి ముందు దేవతలు, అమృతాన్ని తేవడానికి ముందు గరుత్మంతుడు, రుక్మిణితో కలిసి నేను, కుష్ఠువ్యాధితో బాధపడుతున్నపుడు సాంబుడూ కూడా ఈ వ్రతాన్ని ఆచరించడం జరిగింది. కావున నీవు కూడా ఇదే విధంగా వినాయకవ్రతం చేసి విజయాన్ని పొందు. ఇందులో ఎలాంటి సందేహమూ అక్కర్లేదు. అని శ్రీకృష్ణుడు చెప్పగా అదే విధంగా తమ్ముళ్ళతోనూ భార్యలతోనూ కలిసి ఈ వ్రతాన్ని ఆచరించిన ధర్మరాజు కురుక్షేత్ర యుద్ధంలో విజయం సాధించి రాజ్యాన్నీ సంపదనూ తిరిగి పొందాడు. కావున వినాయకుణ్ణి పూజించిన వారికి సకల కార్యాలు సిద్ధిస్తాయి. అందువల్లనే వినాయకుడు సిద్ధివినాయకుడిగా ఖ్యాతి పొందాడు. విద్య కావాల్సిన వారికి విద్య, ధనం కావాల్సిన వారికి ధనం, విజయం కావాల్సిన వారికి విజయం, సంతానం కావాల్సిన వారికి సంతానమూ ఈ వ్రతంతో సిద్ధిస్తాయి. పెళ్ళి పనులు ప్రారంభించడానికి ముందు కానీ ప్రయాణానికి ముందు కానీ గణపతిని తప్పక

పూజించాలి. అంతేకాదు వ్యవసాయం చేసే వారు కూడా పొలం దున్నడానికి ముందు గణపతిని పూజించి పొలం పనులు ప్రారంభించాలి. ఇలా చేయడం వల్ల అన్నింటా కార్యసిద్ధి కలుగుతుంది. గణపతిని తరచుగా పూజించేవారి సంపదలు అక్షయమౌతాయి. పెళ్ళికాని అమ్మాయిలు కూడా మంచిభర్తను కోరుతూ ఈ వ్రతం చేస్తే సద్గుణ సంపన్నుడైన పతి లభిస్తాడు. సువాసినులు ఈ వ్రతం చేస్తే సుఖాన్ని పొందుతారు. పూర్వసువాసినులు కనుక ఈ వ్రతం చేస్తే వారికి ఇక ఏ జన్మలోనూ వారికి వైధవ్యం రాదు. ఈ విధంగా వరసిద్ధి వినాయకవ్రతం చేయడం వల్ల సకల దేవతలూ సంతుష్టులౌతారు. ఇక్కడే గణేశోత్పత్తి కథ కూడా వినాలి.

## గజాసుర వృత్తాంతం - గణేశోత్పత్తి

కృతయుగంలో గజాసురుడు అనే పరమ శివభక్తుడు ఉండేవాడు. ఏనుగు ముఖం కలిగి ఉండడం వల్ల అతనికి ఆ పేరు వచ్చింది. గొప్ప భక్తుడే అయినప్పటికీ, తనలోని తమోగుణాన్ని జయించలేకపోవడం చేత అతనిలో అసురత్వం సమసిపోలేదు. లోకసంక్షేమానికి విరుద్ధమైన భావంతో సాగిన ఆ తపస్సుకు శివుడు వెంటనే ప్రసన్నుడు కాలేదు. అయితే, వేల సంవత్సరాల కఠోర దీక్ష అనంతరం గజాసురుడి ఆర్తిని చూసి భక్తవశుడైన పరమేశ్వరుడు ప్రత్యక్షమై వరం కోరుకోమన్నాడు.

అప్పటికే గజాసురుడిలో ఇతరులకు హాని కలిగించే స్వార్థం తొలగిపోయినప్పటికీ, ప్రేమ రూపంలోని స్వార్థం మాత్రం అలాగే ఉండిపోయింది. దాంతో అతడు శివుణ్ణి "స్వామీ, నీవు ఎల్లప్పుడూ నా కడుపులోనే ఉండిపోవాలి" అని కోరాడు. తమోగుణం కారణంగా అతడి భక్తి స్వార్థంగా మారింది. భగవంతుని

ఎంతగా ఆరాధించినా, అంతశ్చేతనలోని తమోగుణం నశించకపోతే స్వార్థమనే రాక్షస ప్రవృత్తి తొలగిపోదని ఈ ఘట్టం నిరూపిస్తుంది. శివుడు 'తథాస్తు' అని గజాసురుడి ఉదరంలో ప్రవేశించాడు.

పరమేశ్వరుడు అసురుని కడుపులో బందీ కావడంతో సకల లోకాలలోనూ హాహాకారాలు మిన్నంటాయి. పార్వతీదేవి ఆవేదన చెంది, తన పతిని రక్షించవలసిందిగా మహావిష్ణువును ప్రార్థించింది. అప్పుడు శ్రీమహావిష్ణువు శివుని వాహనమైన నందీశ్వరుడిని అలంకరించి, తాను రైతు వేషం ధరించి చేతిలో సన్నాయి పట్టుకున్నాడు. బ్రహ్మదేవుడు మృదంగం/డోలు వాయించగా, ఇతర దేవతలు వాద్యకారులుగా తోడు వచ్చారు. వీరంతా గజాసురుడి రాజసభకు చేరి నందీశ్వరునితో అద్భుతమైన నృత్యం చేయించారు.

ఆ నాట్యానికి పరవశించిన గజాసురుడు, "మీకేం కావాలో కోరుకోండి, ఇస్తాను" అన్నాడు. బృందనాయకుడైన విష్ణువు నవ్వుతూ, "ఈ నందీశ్వరుడు తన స్వామియైన పరమశివుణ్ణి తనపై అధిష్ఠింపజేయాలని కోరుకుంటున్నాడు" అని పలికాడు. వచ్చినవాడు సాక్షాత్తు శ్రీహరి అని, తన అంతరంగంలో ఉన్న శివుని ప్రభావం వల్ల ఇచ్చిన మాట తప్పకూడదని గజాసురుడు గ్రహించాడు. తన అంతం ఆసన్నమైందని తెలుసుకొని పరమేశ్వరుడిని ఇలా వేడుకున్నాడు: "దేవా! నా ప్రాణం పోయినా నా శిరస్సు మాత్రం నిత్యం నీకు అత్యంత సమీపంలోనూ, సకల లోకాలూ పూజించే ఉన్నత స్థానంలోనూ ఉండాలి." అనంతరం నందివైపు తిరిగి, "నందీశ్వరా, నీ స్వామిని నీవు తీసుకువెళ్లు, నేను అడ్డుపడను" అంటూ

సమాధిస్థితిలోకి వెళ్లిపోయాడు. విష్ణుమూర్తి ఆజ్ఞతో నందీశ్వరుడు తన కొమ్ములతో గజాసురుడి పొట్టను చీల్చి శివుణ్ణి బయటకు తెచ్చాడు. తన శిరస్సు ఎల్లప్పుడూ శివుడికి దగ్గరగా ఉండాలని కోరడం వల్ల గజాసురుడి తలను కూడా నందీశ్వరుడే తన కొమ్ములతో వేరు చేసాడు. అలా బంధ విముక్తుడైన శివుడు శ్రీహరి యుక్తిని ప్రశంసించి, భక్తుడి కోరిక మేరకు గజాసురుడి శిరస్సును చేత ధరించి కైలాసానికి బయలుదేరాడు.

శివుడు కైలాసానికి తిరిగి వస్తున్నాడన్న వార్త తెలుసుకున్న పార్వతీదేవి, స్వామిని ఆహ్వానించే ముందు అభ్యంగ స్నానం చేయాలనుకుంది. ఆ సమయానికి ప్రమథగణాలన్నీ శివునికి స్వాగతం పలకడానికి వెళ్లడంతో అంతఃపురంలో ఎవరూ లేరు. అందువల్ల దేవి తన ఒంటి నలుగుపిండితో ఒక బాలుడి రూపాన్ని తీర్చిదిద్ది, ప్రాణప్రతిష్ఠ చేసి వాకిట్లో కావలిగా ఉంచింది. "నా అనుమతి లేనిదే ఎవరినీ లోపలికి రానివ్వవద్దు" అని ఆజ్ఞాపించింది.

కొంతసేపటికి కైలాసపతి అక్కడికి చేరుకోగా, ఆ బాలుడు చేతిలో శూలం పట్టి శివుణ్ణి అడ్డుకున్నాడు. "నేనే ఈ గృహపతిని, దారి విడువు" అని శివుడు చెప్పినా బాలుడు వినలేదు. ఆగ్రహించిన త్రినేత్రుడు తన త్రిశూలంతో బాలుని శిరస్సును ఖండించి లోపలికి ప్రవేశించాడు. విషయం తెలుసుకున్న పార్వతీదేవి పుత్రశోకంతో విలపించింది. జగన్మాత ఆవేదనను చూసి బ్రహ్మాది దేవతలు కలవరపడ్డారు. అప్పుడు మహావిష్ణువు సూచన మేరకు, శివుడు గజాసురుని శిరస్సును తెచ్చి ఆ బాలుడి మొండానికి సంధించి పునర్జీవితుడిని చేసాడు. పార్వతీదేవిని ప్రసన్నం

చేసుకోవడానికి సమస్త దేవతలూ ఆ బాలునికి అమోఘమైన దివ్య శక్తులను, ఆయుధాలను బహూకరించారు. అనేక వరాలనూ ఇచ్చారు. ఆ తర్వాత కొంతకాలానికి కుమారస్వామి జన్మించాడు.

## గణాధిపత్య ప్రదానం

ఇద్దరు కుమారులూ ఎదుగుతున్న సమయంలో, దేవతలూ మునులూ శివుని వద్దకు వచ్చి ఇలా విన్నవించారు: "మహాదేవా! సృష్టిలోని ప్రాకృతిక శక్తులన్నీ వివిధ గణాలుగా ఉన్నాయి. వాటి మధ్య పరస్పర సమన్వయం లోపించడం వల్ల సత్పురుషుల కార్యాలకు నిరంతరం ఆటంకాలు కలుగుతున్నాయి. 'గ'కారం ప్రవృత్తి శక్తులనూ, 'ణ'కారం నివృత్తి శక్తులనూ సూచిస్తాయి. ఈ రెండింటినీ సమన్వయపరిచే ఏకైక నాయకుడు లేకపోవడం వల్ల కల్లోలం ఏర్పడుతోంది. కావున ఒక సమర్థుడైన 'గణాధిపతి'ని నియమించండి." అన్నారు.

అప్పుడు శివుడు తన ఇద్దరు కుమారులను పిలిచి, "మీలో ఎవరైతే భూమండలమంతటినీ ప్రదక్షిణ చేస్తూ, సమస్త పుణ్యతీర్థాలలో స్నానమాచరించి ముందుగా తిరిగి వస్తారో, వారికే ఈ గణాధిపత్యం లభిస్తుంది" అని పరీక్ష పెట్టాడు.

కుమారస్వామి తన చురుకైన నెమలి వాహనం పై వాయువేగంతో తీర్థయాత్రలకు బయలుదేరాడు. గణపతి మాత్రం స్థూలకాయుడై, మూషిక వాహనుడై ఉండడం వల్ల నెమ్మదిగా కదిలాడు. ఆయన నేరుగా తల్లిదండ్రుల వద్దకు వచ్చి, భక్తిశ్రద్ధలతో ముమ్మారు ప్రదక్షిణ చేసి సాష్టాంగ నమస్కారం చేసాడు.

ఆశ్చర్యపడిన పరమశివుడు, "నాయనా, నీ తమ్ముడు ఈ పాటికి ఎన్నో తీర్థాలు దాటి ఉంటాడు. నీవిక్కడే ఉన్నావేమి?" అని అడిగాడు. దానికి గజాననుడు వినయంగా, "తండ్రీ! తల్లిదండ్రులు సకల వేదస్వరూపులు. జగన్మాతాపితరులైన మీ ఇరువురికీ భక్తితో ప్రదక్షిణం చేస్తే సమస్త బ్రహ్మాండాలకు, సర్వ పుణ్యతీర్థాలకు ప్రదక్షిణం చేసినట్లేనని వేదవాక్కు. శాస్త్ర ప్రామాణ్యం ప్రకారం నా ప్రదక్షిణ పూర్తయింది. ఇక నిర్ణయం మీదే" అన్నాడు.

ఇంతలో భూప్రదక్షిణ చేస్తున్న కుమారస్వామికి ఏ పుణ్యక్షేత్రానికి వెళ్లినా, ఏ నదిలో మునిగినా అప్పటికే అక్కడ అన్నగారైన గణపతి స్నానమాచరించి వెళుతున్నట్లు కనిపించింది. తీర్థయాత్రలు ముగించుకుని కైలాసానికి చేరుకునేసరికి వినాయకుడు శాంతంగా కూర్చుని ఉన్నాడు. అన్నగారి బుద్ధివైభవానికి, వేదవిజ్ఞానానికి ముగ్ధుడైన కుమారస్వామి, "తండ్రీ! అన్నగారు విజ్ఞాననిధి. మహా బుద్ధిమంతుడు. గణాధిపత్యానికి ఆయనే సర్వార్హుడు" అని చెప్పి నమస్కరించి నిలబడ్డాడు.

ఆ తరువాత వచ్చిన భాద్రపద శుద్ధ చవితి నాడు త్రిమూర్తులు, దేవతలు, మునుల సమక్షంలో గజాననుడికి అత్యంత వైభవంగా 'గణాధిపతి'గా పట్టాభిషేకం జరిగింది. విశ్వరూప ప్రజాపతి తన కుమార్తెలైన సిద్ధి, బుద్ధులను ఇచ్చి గణేశునికి వివాహం జరిపించాడు. "ఏ కార్యం తలపెట్టినా తొలుత గణాధిపతిని పూజిస్తే సమస్త విఘ్నాలు తొలగిపోతాయి" అని శివుడు ఆదిపూజ్యతను ప్రకటించాడు.

మరుసటి సంవత్సరం భాద్రపద శుద్ధ చవితి నాడు గణాధిపత్య వార్షికోత్సవం జరిగింది. భక్తులందరూ అత్యంత భక్తితో గణపతికి ఉండ్రాళ్ళు, కుడుములు మొదలైన పిండివంటలను సమర్పించారు. లంబోదరుడైన గణపతి వాటినన్నింటినీ సంతృప్తిగా ఆరగించడంతో ఆయన ఉదరం మరింత విశాలమైంది. సాయంత్రం వేళ తల్లిదండ్రులకు సాష్టాంగ ప్రణామం చేయబోగా, పెద్ద బొజ్జ నేలకు తగిలి శిరస్సు నేలకు ఆనలేదు. ఎన్నిసార్లు ప్రయత్నించినా సాష్టాంగ వందనం చేయలేక గణపతి ఇబ్బంది పడడం చూసి, పరమశివుని శిరస్సుపై ఉన్న బాలచంద్రుడు పరిహాసంగా ఫక్కున నవ్వాడు.

ఆ దృష్టిదోషం వల్ల వెంటనే గణపతి ఉదరం పగిలి, ఉండ్రాళ్లన్నీ బయటకు దొర్లి ఆయన నిశ్చేష్టుడై పడిపోయాడు. కొడుకు దుఃస్థితి చూసి ఆగ్రహించిన జగన్మాత, "ఓ చంద్రా! గర్వంతో కళ్లు నెత్తికెక్కి నా బిడ్డను చూసి నవ్వుతావా? నీ పాపిష్టి ముఖాన్ని చూసిన వారందరూ నీలాపనిందల పాలవుదురు గాక!" అని శపించింది.

తల్లి శాపంతో లోకమంతా భయభ్రాంతులకు గురైంది. బ్రహ్మాది దేవతలు తరలివచ్చి, తమ దివ్యశక్తులన్నింటినీ ఏకం చేసి, గణపతి ఉదరాన్ని నాగపాశంతో బంధించి ఆయనను పునరుజ్జీవితుడిని చేసారు. ఆపై జగన్మాతను శాంతింపజేస్తూ, "అమ్మా! లోకాల మనుగడకు చంద్రుని దర్శనం ఆవశ్యకం. అజ్ఞానంతో చేసిన తప్పును మన్నించి శాపాన్ని ఉపసంహరించు" అని ప్రార్థించారు.

పార్వతీదేవి కరుణించి, "ఇచ్చిన శాపం పూర్తిగా వ్యర్థం కాదు. కాబట్టి భాద్రపద శుద్ధ చవితి నాడు మాత్రమే ఎవరూ చంద్రుని ముఖం చూడకూడదు. ఆ ఒక్కరోజు తప్ప మిగిలిన ఏ రోజుల్లో చంద్రుడిని చూసినా ఈ శాపం వర్తించదు" అని శాప విముక్తి మార్గాన్ని ప్రసాదించింది. దేవతలంతా సంతోషించి, పార్వతీ పరమేశ్వరులకు నమస్కరించి తమతమ స్థానాలకు వెళ్లారు. అలా కొంతకాలం గడిచి ద్వాపరయుగం వచ్చింది. ద్వాపరయుగంలో దుష్టసంరక్షణార్థం మహావిష్ణువు కృష్ణునిగా అవతరించాడు.

ఆ సంవత్సరం భాద్రపద శుద్ధ చవితి నాడు శ్రీకృష్ణుడు గోవులకు పాలు పితుకుతూ పొరపాటున పాలలో చంద్రుణ్ణి చూసాడు. ఆహా ఇక నాకు ఎలాంటి అపనిందలు రానున్నాయో అని అనుకుంటూ ఉండగా అలాంటి సందర్భం రానే వచ్చింది.

## స్యమంతకోపాఖ్యానం

యాదవులలో సత్రాజిత్తు అని ఒకరాజు ఉండేవాడు. అతడు సూర్యోపాసకుడు. అతని భక్తికి మెచ్చిన సూర్యుడు, ఓ సత్రాజిత్తూ, నీ భక్తికి మెచ్చాను, నీకు ఏం కావాలో కోరుకో అనగా సత్రాజిత్తు సూర్యదేవుని మెడలో ధగధగా మెరిసిపోతున్న స్యమంతకమణిని ఇమ్మని కోరాడు. అప్పుడు సూర్యుడు ఆ మణిని సత్రాజిత్తుకిచ్చి ఆ మణి విశిష్టత చెప్పాడు.

ఈ స్యమంతకమణిని పూజించువారికి అది ప్రతిరోజూ ఎనిమిది బారువుల బంగారం ఇస్తుంది. అది పూజించబడే దేశంలో కరువు కాటకాలు అకాల మరణాలు గ్రహబాధలు సర్పభయాలు మానసిక శారీరక బాధలు వంచన దొంగతనం వంటి

అశుభాలు ఏవీ ఉండవు అన్నీ శుభాలే అని తెలిపి సూర్యదేవుడు అంతర్ధానమయ్యాడు.

ఆ తరువాత సత్రాజిత్తు ఆ మణిని కంఠంలో ధరించి సంతోషంగా ద్వారకా నగరంలోనికి ప్రవేశించాడు. ఆ మణి ప్రభావం చేత ప్రజలందూ ఇతనిని చూసి సాక్షాత్తూ సూర్యదేవుడేనేమో అనుకున్నారు, కృష్ణుని వద్దకు వెళ్ళి యాదవశ్రేష్ఠుడివైన నిన్ను చూడడానికి సూర్యుడో బ్రహ్మదేవుడో వస్తున్నారని చెప్పగా కృష్ణుడు వాళ్ళ అమాయకత్వం చూసి వస్తున్నది దేవతలెవరూ కాదని మణి ప్రభావం చేత వెలుగొందుతున్న సత్రాజిత్తనీ చెప్పాడు. సత్రాజిత్తు ఆ మణిని వేదపండితుల చేత తన దేవతామందిరంలో ప్రతిష్ఠింపజేసాడు. ఆ తరువాత ఒకనాడు ఆ మణిని యాదవరాజైన ఉగ్రసేనుడికి ఇమ్మని అడిగాడు కృష్ణుడు. దాని కారణం కూడా సత్రాజిత్తు క్షేమం మరియు ద్వారకా ప్రజల సంక్షేమం. సత్రాజిత్తు ఇవ్వలేదు, నేనివ్వను పొమ్మన్నాడు. కృష్ణుడు ఊరుకున్నాడు. ఒకనాడు ఆ మణిని సత్రాజిత్తు తమ్ముడైన ప్రసేనజిత్తు ధరించి అడవిలోని వేటకు వెళ్ళాడు. అప్పుడు ఒక సింహం ప్రసేనజిత్తు పై దాడి చేసి అతడినీ అతడి గుర్రాన్నీ చంపేసి ఆ మణిని తీసుకుపోయింది. ఆ తరువాత జాంబవంతుడు ఆ సింహాన్ని చంపి రత్నాన్ని తీసుకుని ఆడుకునే తన కుమారునికి ఆటవస్తువుగా ఇచ్చాడు. రెండు మూడు రోజులైనా కూడా ప్రసేనుడు రాకపోయేసరికి కృష్ణుడు అడిగినప్పుడు మణి ఇవ్వకపోవడంతో కృష్ణుడే ఆ మణి కోసం ప్రసేనుణ్ణి చంపేసి ఉంటాడని ప్రచారం చేయసాగాడు. ఇది విని తాను చేయని పనికి ఇలా నిష్కారణంగా అపనిందలు భరించాల్సి వస్తున్నందుకు స్వామి చింతించి కొంత పరివారంతో కలిసి

ప్రసేనజిత్తును వెతుక్కుంటూ అడవికి వెళ్ళాడు. అలా వెతుకుతూ ఉండగా సింహం చేతిలో మరణించిన ప్రసేనజిత్తూ అలాగే అతని గుర్రం పడి ఉన్న చోటికి చేరుకున్నారు. దగ్గర్లోనే ఆ సింహం యొక్క కళేబరాన్ని కూడా చూసాడు. అక్కడి నుండీ సింహాన్ని చంపిన ఎలుగుబంటి అడుగులు గమనించి ఆ అడుగులు వెళ్ళిన వైపే నడుచుకుంటూ వెళ్ళగా జాంబవంతుని గుహ వచ్చింది. ఆ గుహ చాలా చీకటిగా ఉంది. ఆ గుహలోనికి సాధారణంగా వెళ్ళడం చాలా కష్టం. అందువల్ల తన పరివారాన్ని గుహ బయటనే ఉంచి కృష్ణుడొక్కడే గుహ లోపలికి వెళ్ళాడు. ఆ గుహలో ఒక బాలుడు ఆ మణితో ఆడుకోవడాన్ని గమనించాడు కృష్ణుడు.ఆ బాలుని వద్దకు కృష్ణుడు వెళ్ళగా ఆ బాలునికి దగ్గరగానున్న దాది తాను ఎప్పుడూ చూడని దివ్యపురుషుని వంటి కృష్ణుణ్ణి చూడగానే గట్టిగా అరచింది. ఆ అరుపు విన్న జాంబవంతుడు అక్కడికి వచ్చి కృష్ణుని ప్రభావం తెలియక ఒక సామాన్య మానవుడిగా భావించి కృష్ణుడితో యుద్ధానికి సిద్ధపడ్డాడు. అలా కృష్ణ జాంబవంతుల యుద్ధం 28 రోజుల పాటు జరిగింది. మహా బలవంతుడైన జాంబవంతుడి శరీరం నుగ్గునుగ్గైపోయింది. శక్తి క్షీణించింది. శరీరం అంతా చెమటతో తడిసిపోయింది. అప్పుడు జాంబవంతుడు స్వామీ, నీవు సాక్షాత్తూ మహావిష్ణువని నాకు ఇప్పుడు తెలిసింది, త్రేతాయుగంలో నా స్వామియైన రామచంద్రుడే నీవు అంటూ అనేక స్తోత్రాలు చేసాడు. అప్పుడు కృష్ణుడు జాంబవంతుడి శరీరాన్ని ప్రేమతో నిమరగా ఆయనకు స్వస్థత చేకూరింది. అప్పుడు కృష్ణుడు జరిగిన కథ చెప్పాడు. అప్పుడు జాంబవంతుడు స్యమంతకమణినే కాక తన కూతురైన జాంబవతిని కూడా కృష్ణుడికే ఇచ్చి పెళ్ళి చేసాడు. కృష్ణుడితో వచ్చిన పరివారం 12 రోజుల వరకు గుహ బయట

వేచియుండి తమ ప్రభువు రాకపోవడం దుఃఖితులై ద్వారకకు వెళ్ళి జరిగింది చెప్పగా దేవకీ వసుదేవులు కృష్ణుని భార్యలు అందరూ చాలా దుఃఖించారు. అందరూ కలిసి కృష్ణుని క్షేమం కోసం దుర్గాదేవిని ఉపాసించారు. దుర్గ ప్రసన్నురాలైంది. అదే సమయంలో కృష్ణుడు స్యమంతమణినీ జాంబవతినీ తోడ్కొని అక్కడ ప్రత్యక్షమయ్యాడు. కృష్ణుణ్ణి అలా చూసిన ప్రజలంతా చాలా సంతోషించారు. అప్పుడు కృష్ణుడు జరిగిందంతా చెప్పి ఆ మణిని సత్రాజిత్తుకే ఇచ్చివేసాడు. సత్రాజిత్తు తాను నిష్కారణంగా కృష్ణుణ్ణి నిందించినందుకు బాధపడి దానికి ప్రాయశ్చిత్తంగా తన కూతురైన సత్యభామను కృష్ణుడికే కట్టపెట్టి తనకు కానుకగా ఆ స్యమంతకమణిని కూడా ఇచ్చాడు. ఇదంతా భాద్రపద శుద్ధ చవితి నాడు చంద్రుణ్ణి చూడడం వల్లే జరిగిందని కృష్ణుడు చెప్పగా దేవతలు మరియు ఇతర మానవులంతా కృష్ణుడితో ఇలా అన్నారు.

స్వామీ మీరంటే సమర్థులు కాబట్టి నీలాపనిందలను ఎదుర్కొని కూడా బయటపడ్డారు. మరి మా లాంటి సాధారణ వ్యక్తుల పరిస్థితేంటి అని అడుగగా కృష్ణుడు ఎవరైతే భాద్రపద శుద్ధ చవితి నాడు ఈ స్యమంతకోపాఖ్యానాన్ని వింటారో వాళ్ళు చంద్రుణ్ణి చూసినా కూడా దోషం ఉండదు అని వరమిచ్చాడు. నాటి నుండి భాద్రపద శుద్ధ చవితి నాడు స్యమంతకోపాఖ్యానం వినడం సంప్రదాయంగా మారింది.

# సింహః ప్రసేనమవధీత్

**సింహః ప్రసేనమవధీత్ సింహో జాంబవతా హతః**

**సుకుమారక మా రోదీః తవ హ్యేష స్యమంతకః**

**ఇతి ధాత్ర్యుక్త సుశ్లోకం యశ్చ స్మృత్వా జలం పిబేత్**

**దైవదృష్ట నష్ట చంద్ర దోషాదేవ ప్రముచ్యతే**

చెంబులో నీళ్ళు తీసుకుని ఈ శ్లోకాన్ని పఠించి ఆ నీటిని తాగాలి. తద్ద్వారా చవితి చంద్రుణ్ణి చూసిన దోషం పరిహరింపబడుతుంది.

---

సింహం ప్రసేనుణ్ణి చంపింది. ఆ సింహాన్ని జాంబవంతుడు చంపాడు. ఓ బాలుడా ఏడవకు, ఈ స్యమంతకమణి నీదే.

ఈ కథలో మనం చూస్తే ఎక్కడా గందరగోళానికి తావు లేదు. జాంబవంతునికి యుక్తవయస్సుకు వచ్చిన ఒక కూతురు మరియు ఆటలాడుకునే వయస్సు కలిగిన కుమారుడూ ఉన్నారు. పురాణాల ప్రకారం ఉయ్యాలలో ఉన్న బాలుడు జాంబవంతుని కొడుకు. ఉయ్యాల ఊపింది ఒక దాది. ఆ దాదే ఈ శ్లోకాన్ని చెప్పింది. కొన్ని పురాణాల ప్రకారం ఉయ్యాల ఊపింది జాంబవతి. జాంబవతే ఈ శ్లోకాన్ని చెప్పింది. సుకుమారక అని స్పష్టంగా పుంలింగంలో ఉండడం వల్ల బాలుణ్ణి ఉద్దేశించి చెప్పిందే ఆ శ్లోకం తప్ప బాలికను ఉద్దేశించి చెప్పింది కాదు. ఇది తెలియక చాలామంది ఉయ్యాలలో ఉన్న శిశువును కృష్ణునికి ఇచ్చి పెళ్ళి చేయడమేంటని అంటున్నారు. పైన తెలిపిన వివరం స్పష్టంగా మనకు శ్రీమద్భాగవతంలో కనిపిస్తుంది. స్వస్తి. ఓం శాంతిః శాంతిః శాంతిః

# 21 పత్రుల వివరాలు



1. మాచీపత్రం (మాచీపత్రి)



2. బృహతీపత్రం (వాకుడాకు)



3. బిల్వపత్రం (మారేడు ఆకు)



4. దూర్వాయుగ్మం (గరిక)



5. దత్తూరపత్రం (ఉమ్మెత్త ఆకు)



6. బదరీపత్రం (రేగు ఆకు)



7. అపామార్గ పత్రం (ఉత్తరేణి)



8. తులసీ పత్రం



9. చూతపత్రం (మామిడి)



10. కరవీర పత్రం (గన్నేరు)



11. విష్ణుక్రాంత పత్రం



12. దాడిమీ పత్రం (దానిమ్మ)



13. దేవదారు పత్రం



14. మరువక పత్రం (మరువం)



15. సింధువారం (వావిలాకు)



16. జాతీపత్రం (జాజి ఆకు)



17. గణకీ పత్రం (దేవకాంచనం)



18. శమీపత్రం (జమ్మి ఆకు)



19. అశ్వత్థపత్రం (రావిఆకు)



20. అర్జునపత్రం (మద్ది)



21. అర్కపత్రం (జిల్లేడు)

# శ్రీ విఘ్నేశ్వర షోడశ నామ స్తోత్రం

సుముఖశ్చైకదంతశ్చ కపిలో గజకర్ణకః

లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః || 1 ||

ధూమ్రకేతు-ర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః

వక్రతుండ-శ్శూర్పకర్ణో హేరంబ-స్స్కందపూర్వజః || 2 ||

షోడశైతాని నామాని యః పఠే-చ్ఛృణు-యాదపి

విద్యారంభే వివాహే చ ప్రవేశే నిర్గమే తథా

సంగ్రామే సర్వ కార్యేషు విఘ్నస్తస్య న జాయతే || 3 ||

చదువు మొదలుపెట్టే ముందు, వివాహాది శుభకార్యాలకు సంబంధించిన పనులు మొదలు పెట్టే ముందు, గృహప్రవేశం మరియు గృహ నిర్మాణ సంబంధమైన పనులు మొదలు పెట్టే ముందు మరియు ప్రయాణం ప్రారంభించే ముందు అలాగే యుద్ధానికి వెళ్ళే ముందు కూడా ఈ స్తోత్రాన్ని పఠిస్తే శుభఫలితాలు వస్తాయి

# సంకట నాశన గణేశ స్తోత్రం

ప్రణమ్య శిరసా దేవం గౌరీపుత్రం వినాయకమ్ ।

భక్తావాసం స్మరేన్నిత్యమాయుష్కామార్థసిద్ధయే || 1 ||

ప్రథమం వక్రతుండం చ ఏకదంతం ద్వితీయకమ్ ।

తృతీయం కృష్ణపింగాక్షం గజవక్త్రం చతుర్థకమ్ || 2 ||

లంబోదరం పంచమం చ షష్ఠం వికటమేవ చ |

సప్తమం విఘ్నరాజం చ ధూమ్రవర్ణం తథాష్టమమ్ || 3 ||

నవమం భాలచంద్రం చ దశమం తు వినాయకమ్ |

ఏకాదశం గణపతిం ద్వాదశం తు గజాననమ్ || 4 ||

ద్వాదశైతాని నామాని త్రిసంధ్యం యః పఠేన్నరః |

న చ విఘ్నభయం తస్య సర్వసిద్ధికరం పరమ్ || 5 ||

విద్యార్థీ లభతే విద్యాం ధనార్థీ లభతే ధనమ్ |

పుత్రార్థీ లభతే పుత్రాన్ మోక్షార్థీ లభతే గతిమ్ || 6 ||

జపేద్గణపతిస్తోత్రం షడ్భిర్మాసైః ఫలం లభేత్ |

సంవత్సరేణ సిద్ధిం చ లభతే నాత్ర సంశయః || 7 ||

అష్టభ్యో బ్రాహ్మణేభ్యశ్చ లిఖిత్వా యః సమర్పయేత్ |

తస్య విద్యా భవేత్సర్వా గణేశస్య ప్రసాదతః || 8 ||

ఇతి శ్రీనారదపురాణే సంకష్టనాశనం నామ గణేశ స్తోత్రమ్ |

## ఫలశ్రుతి

నారదమహర్షి మనకు అందించినటువంటి 12 నామాలు కలిగినటువంటి ఈ సంకట నాశన గణేశ స్తోత్రాన్ని ఎవరైతే మూడు పూటలా పఠిస్తారో వారు చేసే పనుల్లో ఎక్కడా విఘ్నాలు ఉండవు. అన్ని కార్యాలు సిద్ధిస్తాయి. చదువు కావాల్సిన వాళ్ళకు చదువు, డబ్బు కావాల్సిన వారికి డబ్బు లభిస్తుంది. సంతానం కావాల్సిన వారికి సంతానం, మోక్షం కావాల్సిన వారికి మోక్షానికి మార్గమూ ఏర్పడుతుంది. ఇందులో చెప్పిన ఫలములు ఆరు మాసాల పాటూ తప్పక మూడు పూటలా పఠించే వారికి లభిస్తాయి. సంవత్సరం చేస్తే తప్పక సిద్ధిస్తుంది. ఎనిమిది మంది బ్రాహ్మణులకు ఈ స్తోత్రాన్ని కాగితం మీద వ్రాసి ఇస్తే వినాయకుడి ప్రసాదంతో చదువు బాగా వస్తుంది.

## వరసిద్ధి వినాయక వ్రతానికి ముఖ్య సామగ్రి

పసుపు

కుంకుమ

గంధం

అక్షతలు

పువ్వులు (బంతి లిల్లీ కాక భారతీయ పువ్వులు మాత్రమే)

పూలమాలలు

తమలపాకులు

వక్కలు

అగరుబత్తీలు

దీపపు కుందెలు

వత్తులు

నూనె

అగ్గిపెట్టె

కర్పూరం

ఆసనం

పంచపాత్ర

పళ్ళు (అరటి, దానిమ్మ, జామ, వెలగ)

గరిక

మట్టి వినాయకుడు

21 పత్రాలు ( 45వ పేజీలో వాటి పేర్లు ఉన్నాయి)

పాలవెల్లి

అరటి గెలలు

బియ్యం కానీ యవలు కానీ

బెల్లం (ముందు గణపతి పూజలో నైవేద్యానికి)

ప్రత్తి వస్త్రాలు, యజ్ఞోపవీతాలు

మధుపర్కానికి తేనె నెయ్యి పెరుగు

పంచామృతాలు (పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పంచదార)

కొబ్బరికాయలు (నైవేద్యానికి)

మామిడి తోరణాలు

తాంబూలానికి కాసులు

వాయనానికి 10 మోదకాలు ఉంచుకోవాలి

తెల్ల జిల్లేడు పువ్వులు

మందార పువ్వులు

ఎర్రగన్నేరు పువ్వులు (ద్రవ్యాలు ఏవైనా మన శక్తికి తగ్గట్టుగానే తీసుకోవాలి)

## వినాయక చవితి ముఖ్య నైవేద్యాలు

1. ఉండ్రాళ్ళు
2. మోదకాలు (కజ్జికాయలకే ముఖ్యంగా మోదకాలు అని పేరు) (నేతిలో వేయించాలి)
3. జిల్లేడుకాయలు
4. పనస బుట్టలతో ఇడ్లీలు వంటివి
   ప్రాంతీయ ఆచారాన్ని బట్టీ పప్పొరిది, పాల తాలికలు మొదలైనవి
5. అరటి ఆకులు లేదా విస్తరాకులలో నైవేద్యం పెట్టాలి. వెండి బంగారు పాత్రలలో కూడా పెట్టవచ్చు.



మనం ఏ వ్రతం ఏ పూజ చేసుకున్నా కూడా దానికి కారణం దానిని మనకు అందించిన ఈ మహానుభావుడే. మన ధర్మానికి సంబంధించిన సమస్తమైన ఆధ్యాత్మిక జ్ఞానాన్నీ మనకు అందించింది వ్యాసభగవానుడు.

## అలాంటి వ్యాసమహర్షికి నమస్కరిస్తున్నాను

జన్మనిచ్చిన తల్లిదండ్రులకు చదువు చెప్పిన గురువులకు నమస్కరిస్తున్నాను

### దూర్వాయుగ్మ పూజ వివరణ

21 దూర్వాయుగ్మములు 10 నామాలతో పూజ చేయాలి, నామానికి రెండు చొప్పున చేసి చివరి నామానికి మూడు సమర్పించాలి. లేదా 10 నామాలతో పది సమర్పించి మళ్ళీ పది నామాలతో మరొక పది సమర్పించవచ్చు. చివరి నామంగా "వరసిద్ధి వినాయకాయ నమః" అని చెప్పవచ్చు




అవకాశం ఉన్నవారు మన వేదపాఠశాల నిర్వహణకూ

మరియు మనం చేపట్టబోతున్న వేదపాఠశాల

నిర్మాణానికీ ఆర్థికంగా చేయూతనందించండి.

తద్వారా వేదపురుషుని అనుగ్రహానికి పాత్రులు కండి